# యేసు అనుచరులు

తెలుగు మాసపత్రిక

# YESU ANUCHARULU

Telugu Monthly

| హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక: 1 | జనవరి : 2025 | పేజీలు : 32 | వెల : 10/- |
|---|---|---|---|---|---|
| HYDERABAD | VOLUME : 26 | ISSUE : 1 | JANUARY : 2025 | PAGES : 32 | PRICE : 10/- |


## 2025 - సంవత్సరపు క్యాలెండర్



# టి.వి. క్లబ్ భాగస్వాములు

## వీరి కొరకు ప్రార్థిస్తున్నాము


బ్యులకేథరిన్
కడప


స్వస్థిక్
కావలి


ఎల్. ప్రిన్సీ
ఉదయగిరి


ఎల్. రేయ సనేం
ఉదయగిరి


కల్పన
వెంకటగిరి


డైస్లీయోసి
బెంగళూర్


కారుణ్య
నార్త్ రాజుపాలెం


పి. హిమతేజ
మేర్లపాలెం


పి. ప్రవల్లిక
మేర్లపాలెం


పి. పల్లవి
మేర్లపాలెం


బి. ఆదిత్య
కాకినాడ


బి. నికిత
కాకినాడ


పి. జోషి
సకినేటిపల్లి


పి. కీర్తన
కొటికలపూడి


ఎబ్నెజర్
గంగపర్రు


పి. జీవన్
కవిటం

**మీ బిడ్డలను కూడా టి.వి. క్లబ్ లో చేర్పించండి**

# యేసు అనుచరులు

సంచిక: 1 జనవరి: 2025 సంపుటి: 26


1. సంపాదకీయం
2. నూతన సంవత్సరం: సంక్షిప్త సందేశాలు / గ్రీటింగ్స్
   - సహో. యం.సి. న్యూటన్‌బాబు
3. సమయమును పోనియ్యక
   - సహో. పూడి జోసఫ్ జయబాబు
4. దైవచిత్తాన్ని హృదయ పూర్వకంగా స్వీకరించే ధన్యత.
   - శ్రీమతి మెంటే దయారాజగిరి
5. నూతన వత్సర నిర్ణయము
   - శ్రీమతి బి. విమలారెడ్డి
6. ఏరుకొన్న పరిగె
   - సహో. కె.పి. సుగణాకర్


## ఆత్మసాక్ష్యం

క్రీస్తు యేసు పరిశుద్ధ నామాన్ని బట్టి మీ అందరికీ శుభాశీస్సులు ఎలా ఉన్నారు? నూతన సంవత్సరం ఎలా ప్రారంభమైంది నూతన సంవత్సరంలో నేను అన్నయ్యగారు ఒక సంఘానికి వెళ్ళాం మా ఇద్దరిని చూసి ఇద్దరు చెల్లెలు వచ్చారు అన్నయ్య మిమ్మల్ని చూసి ఎంతో సంతోషంగా ఉంది ఎందుకు అనగా మా తాతయ్య గారు జోషి గారి వాక్యాన్ని వినేవారు పొలం పని అంతా చేసుకుని శుభ్రంగా స్నానం చేసి, మా అందర్నీ రేడియో ముందు కూర్చోబెట్టి జోషి అన్న గారి వాక్యం విన్నాకే మేము భోజనం చేసే వారం, ఆరోజు మా తాతగారు ఏ ఆత్మీయ శిక్షణ అయితే మాకు ఇచ్చారు. దానిని బట్టి ఈరోజు మేము ఎంతో ఆత్మీయంగా ఉన్నాం తాతగారికి బైబిల్ చదవడం వచ్చేది కాదు కానీ తాతయ్య గారు రేడియో ప్రసంగాలు వింటూ ఎంతో ఆత్మీయంగా బలపడి మాకు కూడా ఎంతో ఆత్మీయ క్రమశిక్షణ నేర్పించారు. ఒకానొక సమయానికి జోషి గారు రేడియో వాక్యాలు విన్నాక తాతయ్య గారు బైబిల్ చదవడం ప్రారంభించారు అది మేము చూసి ఎంతో ఆశ్చర్యపోయాం. ఈరోజు మేము ఇంత ఆత్మీయంగా ఉన్నాము అని అంటే, మా తల్లిదండ్రులు యొక్క ఆత్మీయ జీవితం, దానితోపాటు మా తాతయ్య గారికి ఉన్న పట్టుదల, ఆత్మీయంగా బలపడాలి నేనే కాదు నా కుటుంబం అంతా కూడా ఆత్మీయంగా బలపడాలి అనే ఒక ఉద్దేశంతోనే, మమ్మల్ని వాక్యం విననిదే భోజనం కూడా చేయకూడదు అనే ఆత్మీయ క్రమశిక్షణ మాకు నేర్పించారు ఈ కొద్దిపాటి సాక్షాన్ని ఇద్దరు చెల్లెలు నాతోని అన్నయ్య గారితోని పంచుకున్నప్పుడు ఎంతగానో సంతోషం కలిగింది ఎందుకనగా ఒక చిన్ని గ్రామం నుంచి వచ్చిన మా తండ్రిగారైన జోషిన్న గారు వారి సువార్త పరిచర్య ద్వారా అనేకుల్ని ఏ భేదం లేకుండా ధనవంతులు పేదలు, ఉద్యోగస్తులు, పొలం పని చేసుకునేవారు ఎవరినైనా దేవుడు ఒక అల్పుడైన జోషి గారు లాంటి వారిని ఒక పాత్రగా సువార్త ప్రకటించడానికి ఉపయోగించి అనేకుల్ని ప్రేరేపించి, బైబిల్ చదవడం రాని వారు కూడా, రక్షణ పొంది దేవుని ఆత్మ ద్వారా దీవింపబడి బైబిల్ చదివే విధంగా, కుటుంబాన్ని కూడా ఆత్మీయ క్రమశిక్షణలో నడిపించే విధంగా చేసినందుకు, ఘనత, మహిమ, ప్రభావాలు ఆ దేవాది దేవుడికి చెల్లిస్తూ ఈ కొద్దిపాటి సాక్షాన్ని దేవుడికి మహిమార్థంగా మీ ముందుకు తీసుకొని వస్తున్నాం దేవుడు మిమ్మల్ని దీవించే మెండుగా నూతన సంవత్సరంలో ఆశీర్వదించును గాక ఆమెన్

ఇట్లు
యేసు అనుచరులు

**గమనిక:** చిన్న మార్పును గమనించవలసిందిగా కోరుతున్నాము మీరు ఇప్పటినుండి ప్రేయర్ రిక్వెస్ట్‌లు MO'S, DD Cheques ద్వారా ఈ చిరునామాకి సంప్రదించగలరు.


**యేసు అనుచరులు**
New Address: H.No. 1-4-971, 972, 972/1,
Flat No. G-3, Partani Towers, Golkonda X Roads
Musheerabad, Hyderabad - 20.

98480 38767, 27671500, 98488 76666

98488 76666


| | |
|---|---|
| Name | : JESUS FOLLOWERS MINISTRIES |
| Bank | : UNION BANK |
| Branch | : Bakaram, Hyderabad. |
| A/c No. | : 003210011900762 |
| IFSC No | : UBINO800325 |

# సంపాదకీయం...



“యేసు అనుచరులు” మాస పత్రికను క్రమంగా చదువుచూ, ఆధ్యాత్మికంగా మేలు పొందుతున్న ప్రియులందరికి నా హృదయాంతరంగములో నుండి కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తున్నాను. 2024వ సంవత్సరము గడిచిపోయింది. క్యాలెండరు మారింది. డిసెంబర్ 31వ తారీఖున వాచ్‌నైట్ సర్వీస్‌కి వెళ్ళి వాగ్ధాన కార్డు తీసికొని ఆ సమయంలో చదువుకొన్న ఉత్సాహం కూడా పోయింది. నాకీ వాగ్దానం వచ్చింది. నాకా వాగ్దానం వచ్చింది అని మురిసిపోయిన అనుభవం 1వ తారీఖు తెల్లవారుజాము అనుభవం. ఆ వాగ్ధానపు కార్డు ఎక్కడ పెట్టారో వారికే గుర్తు వుండదు. ఏ వాగ్ధానము ఆ సమయంలో చదివారో అప్పుడే మర్చిపోయారు. వాగ్ధానపు కార్డుల పరిస్థితి చిలకజోస్యంగా తయారయింది. “గ్రంథ వాగ్ధానంబులన్ని నావి ప్రతి అధ్యాయం. ప్రతీ వచనం గ్రంథ వాగ్ధానంబులన్నినావి అనే పాట పాడతారు మరల ఈ కార్డులమీద ఎందుకు ఆధారపడతారో తెలియదు. **భక్తులు సదుద్దేశంతో ప్రారంభించిన కొన్ని అలవాట్లను, ఆచారములుగా మార్చేస్తున్నామని గ్రహించాలి.** ప్రతీరోజు వాక్యం చదువాలి. ఆ రోజు చదివిన వాక్యములో నుండి ఒక వాగ్ధానాన్ని దయచేయమని ప్రభువును అడగాలి.

సంవత్సరము మారింది. బ్రతుకు మారిందా? భార్యభర్తల మధ్య అవే కొట్లాటలు, ఇద్దరూ కొన్ని రోజులుగా మాట్లాడుకోలేని దుస్థితి, శాంతి సమాధానములేని పరిస్థితి దీనంతటికి కారణం హృదయంలో మార్పులేక అంటే మామ్మి డాడి మారుమనస్సు పొందారు. బాప్తిస్మము తీసికొన్నారు. ప్రతీ ఆదివారం క్రమంగా గుడికి వెళ్తారు. ప్రభుబల్లలో పాలు పొందుతారు. కాని వారిద్దరి మధ్య

వుండవలసిన సత్సంబంధాలుండవు. మా మమ్మీ లేక మా డాడి ముచ్చుగా వుంటారు అని బిడ్డలు వాపోతూ వుంటారు. తల్లిదండ్రులముగా మనం గ్రహించవలసింది. మన బిడ్డలు మనలను గమనిస్తున్నారని కుటుంబ జీవితం బాగుగా వుండాలి. ఇంటిలో ఎవరో ఒకరు సర్దుకోవాలి. ఇద్దరు మొండిగా వుండటం బిడ్డలకు ఆశీర్వాదము కాదు. తల్లి దండ్రులగు ఆశీర్వాదము కాదు.

2024 లో మన ఇండ్లలో కొంతమంది బిడ్డలకు వివహాలు జరిగాయి. దేవుని నామానికి స్తోత్రము కొన్ని ఇండ్లలో బిడ్డలకు వివాహాలు తొందరపడి చేసారు. ఎన్నో సంబంధాలు చూసాము. ఎవ్వరూ కుదరడంలేదు. ఎవరో ఒకర్లే వారే బావుంటారు. అనే ఉద్దేశంతో పెండ్లి చేసారు కదూ. అమ్మా! బాబూ! పెండ్లి అయిన ఆ యౌవన బిడ్డలు ఏ రీతిగా వారు తమ సంసారము సాగిస్తున్నారో ఎప్పుడయినా తెలిసికొన్నారా? విశ్వాసులైన బిడ్డలను (తొందరపడి) అవిశ్వాసులకు అంటగట్టేస్తున్నారు.. వారు గుడిలో క్రైస్తవులు బయట క్రైస్తవేతరులు, ప్రభువు నామమునకు అవమానము కాదా? ఈ రీతిగా జరిగిన కొన్ని వివాహాలు, వారిజీవితాలు బాగుగా వుంటే వుండవచ్చు. ఏది ఏమయినా, క్రైస్తవులు (విశ్వాసులు) క్రైస్తవేతరులను వివాహం చేసికోగూడదు. తాత్కాలికంగా బాగుగానే ఉన్నారని మనం సమర్థించుకోకూడదు. మానసికంగా ఎంతోమంది ఆడబిడ్డలు క్రుంగిపోతున్నారు. ఏ రీతిగా వారిని ఓదార్చాలో ఆయా సమయాల్లో మాకు అర్థము కాదు. బిడ్డల వివాహాలు అలస్యమయినా కంగారు పడవద్దు. ప్రార్థించండి ప్రభుపై ఆధారపడండి. ఇంకొక సలహా, ఒక సేవకునిగా ఈ విషయాలు రాస్తున్నాను. ఏ సంఘ సిద్ధాంతములో పెరిగారో, ఆ సంఘ సిద్ధాంతాములు సమ్మతించే క్రీస్తును వెంబడించేవారు ఇతరులను సరైన మార్గంలో నడిపిస్తారు. వారికే మన బిడ్డలను యివ్వడం మంచిది. తదుపరి సంఘ సిద్ధాంతములపై విడిపోయిన సంబంధాలు నేనెరుగుదును. బిడ్డల వివాహ విషయాల్లో మనం బాగా దూరదృష్టి కలిగివుండాలి. అబ్బాయి బాషలు మాట్లాడని సంఘములో పెరిగాడు. అమ్మాయి భాషలు మాట్లాడే సంఘములో పెరిగింది.

ఇద్దరికి పెండ్లయింది. కొద్ది కాలానికి (ఆధ్మాత్మిక గర్వము, ఆధ్యాత్మిక తక్కువ భావము) వచ్చింది. నేనీమాటలు ఒక సభలో చెప్పాను. సభ అయిన తరువాత ఒక యౌవనజంట నన్ను కలిసి, ఇదే సమస్యను నాతో పంచుకొన్నారు. ధనికులు, పేదవారు, చదువుకొన్నవారు, చదువులేనివారు, కుల పట్టింపులు గలవారు, వివాహ బాంధవ్యములోనికి వచ్చేటప్పుడు జాగ్రత్తగా వుండాలి. పాపమునకు కులము లేదు. ఆస్తి అంతస్తులు లేవు. వివాహానికి ఇవన్నీ వున్నాయి. ఈనాడు యువత అదుపు తప్పింది. మేము సమాజములో వున్నాము కాబట్టి జాగ్రత్తగా వుండాలనే అవగాహన కరువయింది. అలవాట్లు కూడా ఈ విధంగానే వున్నాయి..

మగ పిల్లలు త్రాగుతున్నారు. డ్రగ్స్ (మత్తుమందులు) వేసికొంటున్నారు. వాళ్లకంటే మేమేమి తక్కువ అని ఆడవాళ్ళు కూడా తీసికొంటున్నారు. పౌలుగారు ఎప్పుడో తన ఆధ్మాత్మిక కుమారుడ్ని ఈ విధంగా హెచ్చరించాడు. (2తిమోతి 3:17)

“అంత్య దినములలో అపాయకరమైన కాలాములు వచ్చునని తెలిసికొనుము. ఎలాగగనగా మనుష్యులు స్వార్ధ ప్రియులు, ధనాపేక్షులు, బింకములాడువారు, అహంకారులు, దూషకులు, తల్లిదండ్రులకు అవిధేయులు, కృతజ్ఞతలేనివారు, ఆపవిత్రులు, అనురాగరహితులు, అతిద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, క్రూరులు, సజ్జనద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, క్రూరులు, సజ్జనద్వేషులు, ద్రోహులు, మూరు?లు, గర్వాంధులు దేవునికంటే సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు పైకి భక్తిగల వారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించనివారునై యుందురు. ఇట్టి వారికి విముఖుడవై యుండుము. పాపభరితులై నానా విధములైన అనుభవ జ్ఞానము ఎప్పుడును పొందలేని అవివేక స్త్రీల యొక్క యిండ్లలో చొచ్చి, వారిని చెరపట్టుకొని పోవువారు వీరిలో చేరినవారు.

పరిశుద్దాత్మదేవుడు ఎప్పుడో ఈ మాటలు రాసాడు. ఇవి ఇప్పుడు కూడా ఎంత సత్యమో మనం అర్థము చేసికోవాలి. అందుచేతనే దేవుని వాక్యమును

ఎప్పుడు వీలుపడితే అప్పుడు చదువుతూనే వుండాలి. ఈ దినాలలో దేవుని వాక్య ప్రకటన చాలా విరివిగా సాగుతోంది. టి.వి. Social Media, పరిచర్యలు ఇంట్లో ప్రతీ క్షణం మారుమ్రోగుతున్నాయి. వీటితోపాటుగా పత్రికలు ఇండ్లలోనికి వస్తున్నాయి. వూకదంపుడు ప్రసంగాలకు తక్కువలేదు. ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో క్రైస్తవేతరులకు తెలియడంలేదు. క్రైస్తవులు కూడా ఎక్కడ హంగులు ఎక్కువగా వుంటున్నాయో అక్కడకు పరుగుపెడుతున్నారు. ప్రియులారా! గమనించండి. పైపై విషయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకండి. బెరయ విశ్వాసులు ఏ రీతిగా జీవించారో ఆ రీతిగా జీవించండి.

అ.కా. 17:11 వీరు థెస్సలోనీకలో వున్న వారికంటే ఘనులై యుండిరి. గనుక ఆసక్తితో విశ్వాసులవలె ప్రసంగీకులు చెప్పిన మాటలు, దేవుని వాక్యమునకు సరిపోయినవో లేవో అని పరీక్షించాలి, వెలి చూపువలన గాక, దేవుని వాక్య పరిశోధనలో ఇతరుల వాక్య విశ్లేషణను పరీక్షించాలి. మా దగ్గరకు వచ్చిన వారికి అవి జరుగుతున్నాయి. ఇవి జరుగుతున్నాయి. అని టి.విలలో Social Media, వేదికలపై ప్రకటనలు చేస్తున్నారు కాబట్టి చాలామంది తప్పుడు విధానలలో నడుస్తున్నారు. చాలా విచారం,

2024 సంవత్సరమంతా, యేసు అనుచరులు వివిధ పరిచర్యలకు సహాయపడిన వారందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలయపరుస్తున్నాము. మా పక్షముగా పరిచర్య పక్షముగా, ఆ ప్రియ ప్రభువే మిమ్ములను దీవించునుగాక!

2025 కాలెండర్లు కొనుటద్వారా సహాయపడిన ప్రియులకు వందనములు, క్యాలెండర్ల ద్వారా వచ్చిన డబ్బును మేము చెప్పిన రీతిగా, తప్పనిసరిగా పేదవారికి, సహాయపడతాం. పరిచర్య విస్తరణ కొరకు, మా ఆరోగ్యాల కొరకు, యేసు అనుచరులు ప్రయాణ కాపుదల కొరకు దయతో ప్రార్థించండి. దేవుడు మిమ్ములను నిండారుగా దీవించునుగాక! ఆమేన్.

★కావాలి★ ★కావాలి★ ★కావాలి★

యేసు అనుచరుల పరిచర్య బహు బలంగా విస్తరిస్తున్న పక్షాన సేవకులు కావలెను. మిషనరీ పరిచర్య దర్శనము కలిగినవారు ఆంధ్ర, తెలంగాణాలోని క్రొత్త జిల్లాల్లో విస్తరించాము. "కోత విస్తారముగా ఉన్నది". పనివారు తక్కువగా ఉన్నందున మిషనరీ దర్శనము కలిగిన వారు యేసు అనుచరులతో కలిసి పనిచేయుటకు ఆసక్తి కలిగినయున్న వారు మమ్మల్ని కలిసి సంప్రదించగలరు. సెల్ నెం.: 7660002400, 7660002419, 7660002420, 7660002421, 7660002422

## ముఖ్య గమనిక

### తిరుపతి చర్చి దృశ్యాలు 31వ పేజిలో

క్రీస్తు యేసు పరిశుద్ధ నామాన్ని బట్టి మీ అందరికీ శుభాశీస్సులు నూతన సంవత్సర శుభాకాంక్షలు, ఈ నూతన సంవత్సరములో నూతన సంవత్సర యేసు అనుచరుల పరిచర్య పక్షముగా కొన్ని విషయాలు మీతో పంచుకోవాలని ఆశ కలిగి ఉన్నాను మొట్టమొదటిగా యేసు అనుచరులకున్న భారం పేదల మధ్య పరిచర్య తిరుపతి ప్రాంతంలో యేసు అనుచరుల ప్రార్థన మందిరం స్థాపించబడినది అదొక ఎస్సీ కాలనీలో ఉంది. ప్రతి సంవత్సరం డిసెంబర్ 19 సంఘ వార్షికోత్సవ సందర్భంగా ఆ ప్రాంతంలో ఉన్న పేదలకి ఎంతోకొంత మా స్తోమత మేరకు మేము సహాయం చేస్తున్నాము ఈసారి చలి తీవ్రతను బట్టి అక్కడ ఉన్న పేద ప్రజలకి కొన్ని రగ్గులు పంచడం జరిగింది ఇది మేమేదో గొప్ప పని చేశామని కాదు కానీ మీరు ప్రేమించి మా కొరకు ప్రార్థించడం బట్టి మమ్మల్ని ఎంతో ఆత్మీయంగా ఆర్థికంగా ప్రోత్సహించడాన్ని బట్టి ఇంత గొప్ప పరిచర్య మేము చేయగలుగుతున్నాము దానిని బట్టి ఘనత మహిమ ప్రభావాలు దేవాతి దేవుడికి చెల్లిస్తూ మీకు కృతజ్ఞతలు మేము చెల్లించుకుంటున్నాము



2. డిసెంబర్ 18 తారీఖున నేను రాజోలు ప్రాంతంలో సువార్త ప్రకటించి తిరిగి వస్తుండగా రెండు టైర్లు తెల్లవారుజామున పేలిపోయినవి అది డివైడర్ కి గుద్దున్నది డ్రైవర్ అదుపులోకి తీసుకొచ్చాడు ఆ సమయంలో ఏదైనా జరగవచ్చు కానీ దేవుని కృప యేసు అనుచరుల పరిచర్యను ప్రేమించి మా కొరకు ప్రతిరోజు ప్రార్థించే మీలాంటి వారి యొక్క ప్రార్ధనలు బట్టి ఏ అపాయము జరగకుండా దేవుడు మమ్మల్ని కాచి కాపాడారు నేను నాతో పాటు ఇద్దరు సేవకులు ఏ అపాయము జరగకుండా మళ్లీ ఆ టైర్లను మార్చుకొని తిరిగి హైదరాబాద్ ప్రయాణం చేయడం జరిగింది. దేవుని నమ్ముకుంటే దేవుడు ఎంతో గొప్ప రీతిలో ఆశీర్వదిస్తారు ఎంతో గొప్పగా మనల్ని సంరక్షిస్తారు అనే దానికి నిదర్శనం ఈ ఘటన.

కాబట్టి నూతన సంవత్సరంలో ఎన్ని ఆటంకాలు వచ్చినా ఇంకా బలమైన రీతిలో సువార్త ప్రకటించి దేవుని కొరకు జీవించే ఆత్మీయ అనుభవంలోకి దేవుడు మహిమ పొందుకొనే విధంగా సువార్త పరిచర్యలో నేను అన్నయ్య గారు చేయునట్లుగా మా కొరకు మీరు ప్రార్థిస్తున్నారు అందుకు మా కృతజ్ఞతలు ఇంకా బలంగా ప్రార్థించమని మా మనవి.

దేవుడు మిమ్మల్ని దీవించి ఆశీర్వదించును గాక ఆమెన్.

## యేసు అనుచరుల

### నూతన సంవత్సర శుభాకాంక్షలు

**గమనిక**: పేజి నెం.10 పట్టికలో తెలుపబడిన యేసు అనుచరుల సేవకులు మీ ఇంటిని దర్శించి మీ కొరకు, మీ కుటుంబాల కొరకు ప్రార్థిస్తారు. మీ సహాయ సహకారాలు అందించి, అదరించగలరు. మీరు యేసు అనుచరుల పరిచర్యకు చేయుచున్న సహాయమును బట్టి కృతజ్ఞతలు. మిమ్మును మీ కుటుంబాలను దేవుడు అత్యధికముగా దీవించును గాక.

**విజ్ఞప్తి:** "యేసు అనుచరులకు సహాయపడుచున్న ప్రతివారికి యేసుక్రీస్తు ప్రభువారి పరిశుద్ధ నామములో మా హృదయపూర్వక వందనాలు, మీలో ఎవరిదగ్గరైన **నా కృప నీకు చాలును** (Box) ఉండి మీ గృహమును ఎవరు దర్శించని యెడల మీ కొరకు ప్రార్థించుటకు రానియెడల ఈ క్రింద పేర్కొన్న నెంబర్ కి ఫోన్ చేయండి. లేక 9848038767, 9848876666, 040-27671500, ఫోన్ చేసి పరిచర్యకు సహాయపడండి, సహకరించండి. ఎవరికైన **నా కృప నీకు చాలును** అను (Box) ద్వారా సహాయం చేయాలనుకున్నవారు మమ్మల్ని సంప్రదించగలరు. మిమ్మల్ని మీ కుటుంబాలను దేవుడు సమృద్ధిగా దీవించి, ఆశీర్వదించునుగాక.

## జనవరి నెలలో మీ ఇంటిని దర్శించే "యేసు అనుచరులు"

| సం. పేరు | దర్శించే స్థలాల | పాత సెల్ నెం. | కొత్త సెల్ నెం. |
|---|---|---|---|
| 1. బి.జేమ్స్ | కాకినాడ, పరిసర ప్రాంతాలు | 7660002401 | 9848173018 |
| 2. ఎ.జోసెఫ్‌కుమార్ | కాతేరు, రాజమండ్రి, కొవ్వూరు, దవళేశ్వరం, నిడదవోలు, గూటాల, చాగల్లు, దొమ్మేరు, తొర్రెడు | 7660002402 | 9948142336 |
| 3. కె. హరిబాబు | ఏలూరు, కొల్లేరు, తాడేపల్లిగూడెం చింతల పూడి | 7660002403 | 9949100718 |
| 4. జె.పాల్ | గుంటూరు, మంగళగిరి, బాపట్ల కె.బి.పాలెం, పెదనందిపాడు | 7660002405 | 9704472887 |
| 5. ఎస్. రాజు | గుంటూరు, నర్సరావుపేట, మాచర్ల సత్తెనపల్లి, దాచేపల్లి | 7660002406 | 9948548729 |
| 6 ఎఫ్రా | కనిగిరి ఒంగోలు, చిరాల, తెనాలి, పరుచూరు, చెన్నై | 7660002407 | 9396346490 |
| 7. కె. బాబు | నెల్లూరు, కడప జిల్లాలు, బెంగళూరు, | 7660002408 | 9393210606 |
| 8. ఎ.వి. రమణారెడ్డి | కర్నూలు, నంద్యాల పరిసర ప్రాంతాలు | 7660002409 | 9346438027 |
| 9. సంపత్ కుమార్ | కర్నూలు, పంచలింగాల, బి.సంగవరం, నందికొడ్కూరు, మహబూబ్ నగర్ | 7660002410 | 9949151335 |
| 10. కె. శామ్యూల్ | అనంతపూర్ జిల్లా, బళ్ళారి, ధర్మవరం | 7660002411 | 9640422365 |
| 11. ఎం. ఉదయ్‌కుమార్ | తిరుపతి, చిత్తూరు పరిసర ప్రాంతాలు | 7660002412 | 9177157971 |
| 12. బి. సుధాకర్ | విజయవాడ, కృష్ణాజిల్లా, పరిసరప్రాంతాలు | 7660002413 | 9491881639 |
| 13. పి.జె.డి. కుమార్ | వరంగల్, హన్మకొండ, కాజిపేట్, ఆదిలాబాద్, పెద్దపల్లి | 7660002414 | 9441821807 |
| 14. కె. అనీల్ కుమార్ | జంట నగరాలు | 7660002415 | |
| 15. ఎం. అబ్రహాము | జంట నగరాలు | 7660002416 | |
| 16. ఎన్.ఎస్.చక్రవర్తి | విశాఖపట్నం జిల్లా పరిసర ప్రాంతాలు | 7660002417 | 8106208989 |
| 17. విమలావసంతరావు | హుబ్లీ | | 9945662172 |
| 18. ఆర్. సన్యాసిరావు | శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు | 7093083846 | 8985050835 |




# నూతన సంవత్సరం: సంక్షిప్త సందేశాలు / గ్రీటింగ్స్




సహో.యం.సి. న్యూటన్ బాబ్

నర్సాపురం, 96188 71875


ప్రభువు మహా కృపవల్ల మనమందరము నూతన సంవత్సరములో ప్రవేశించాము. ఈ నూతన సంవత్సరానికి పాలకుడైన మన తండ్రితో కూడా తాజాగా నడవడానికి ఆ తండ్రే సహాయము చేయునుగాక! మనము కూడా లోతైన తీర్మానంతో క్రైస్తవ విశ్వాస జీవితము జీవించడానికి ప్రార్థన చేద్దాము. ప్రయత్నము కూడా చేయాలి. “ప్రభువా! ఈ సంవత్సరము నేను పూర్తిగా మారాలని కోరుకుంటున్నాను. గత సంవత్సరాలలో మారతానని వాచ్‌నైట్ సర్వీసు, లేక క్రొత్త సంవత్సరములో వాగ్దానము చేసాను. గానీ వాగ్దానము చేసినట్టుగా జీవించలేకపోయాను. కానీ ఈ సంవత్సరము నా ప్రార్థన ప్రత్యేకమైనది. ఇప్పుడు నాకు జ్ఞానోదయము అయినది. నీ ప్రేమగల ప్రణాళికల ప్రకారము నన్ను నడిపించండి. నన్ను, నా సమస్తాన్ని నీ గాయపడిన హస్తాలకు అప్పగిస్తున్నాను” అని ప్రార్థనతో ప్రారంభించండి.

**నూతన ప్రారంభం:** మీకు ఒక క్రొత్త కొటేషన్ గుర్తు చేస్తున్నాను. No one can go back and start new begining, but any one can start today, and make a new ending. “ఎవడును వెనక్కి వెళ్ళి క్రొత్త ఆరంభాన్ని ఆరంభించలేడు, గానీ ఎవరైనా గానీ ఈ రోజు ప్రారంభిస్తే క్రొత్తగా ముగించగలరు?” ఒక్కసారి మిమ్ముల్ని మీరు ప్రశ్నించుకోనండి. గత సంవత్సరములో ఏదైనా నూతనముగా ముగించారా? ఏ మాత్రము భయము లేకుండా ఈ క్రొత్త సంవత్సరాన్ని ప్రారంభించడానికి, ముగించడానికి 4 కారణాలు:

**అంశము – 1:** క్రొత్త సంవత్సరము ప్రారంభించడానికి నాలుగు కారణాలు

1. సంతృప్తికరమైన ఆయన పోషణ (The Contentment in His Provision)
2. సహవాసముతో కూడిన ఆయన సన్నిధి (The Companionship in His Presence)
3. నమ్మకమైన ఆయన వాగ్దానము (The Confidence of His Promise)
4. ఆదరణతో కూడిన సంరక్షణ (The Comfort of His Protection)

సింపులుగా చెప్పాలంటే

1. Contentment - Provision
2. Companionship - Presence
3. Confidence - Promise
4. Comfort - Protection

ఆశలను అదుపులో వుంచుకొన్నవాడే ఆశీర్వాదాలు పొందగలడు

**1. సంతృప్తికరమైన ఆయన పోషణ** (The contentment in His provision):

"కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును" (ఫిలిప్పీ 4:1). దేవుడు మన ప్రతి అవసరాన్ని తీరుస్తాడు. మన శారీరక, ఆత్మీయ అవసరాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. క్రీస్తుకు వేరై మనము దేవుని దీవెనలు పొందలేము. మన అవసరాలన్నీ క్రీస్తునందు, క్రీస్తు ద్వారా మాత్రమే తీరుతాయి. క్రీస్తుతో కూడ దేవుడు ఉచితంగా మనకు సమస్తము దయచేస్తాడు.. దేవుని దగ్గర చాలినంత ఐశ్వర్యము ఉంది. మనుషుల దగ్గర ఎంత మాత్రము మనము చేయి చాపాల్సిన పనిలేదు. అక్కరలు (అవసరతలు) మాత్రమే తీరుస్తాడు. కోరికలు కాదు. మనకు ఫలానిది అవసరమని దేవునికి అనిపించినప్పుడు ఆయన సమయంలో తప్పక యిస్తాడు. మనకు అవసరమైన దానికంటే మించి ఇవ్వడు. కావలసిన వాటికన్న అధికంగా కోరడము దురాశ అవుతుంది. "అబ్రాహాము ఆ చోటికి యెహోవా ఈరే అను పేరు పెట్టెను. అందుచేత యెహోవా పర్వతము మీద చూచుకొనును అని నేటి వరకు చెప్పబడును" (ఆది 22:14). తన సేవకులకు, తన పిల్లలకు శ్రేష్టమైన వస్తువులు సమృద్ధిగా ఇస్తాడు. మన మనసులను, హృదయాలను, జీవితాలను ఆయనకు పూర్తిగా సమర్పించడము మన బాధ్యత. "తిండి లేక తిరుగు లాడుచు, కాకి పిల్లలు దేవునికి మొర్ర పెట్టునప్పుడు కాకికి ఆహారము సిద్ధపరచు వారెవరు?" (యోబు 38:41). "సింహపు పిల్లలు లేమి గలవై ఆకలిగొనును. యెహోవాను ఆశ్రయించు వారికి ఏ మేలు కొదువై యుండదు" (కీర్తన 34:10).

తృప్తి (సంతృప్తి) అంటే దేవుని మీద నమ్మకము ఉంచడము వల్ల కలిగే ఫలితము. దేవుడు తాను అనుకొన్న స్థానములో మనల్ని ఉంచాడు. మరీ తక్కువ కాకుండా మరీ ఎక్కువ కాకుండా ఆయన ఇష్ట ప్రకారము మనకిచ్చాడని నమ్మడమే తృప్తికి దారి. తృప్తి మనల్ని భౌతిక వస్తువులపై వ్యామోహము లేకుండా చేస్తుంది. "ధనాపేక్షలేని వారై మీకు కలిగిన వాటితో తృప్తి పొందియుండుడి-నిన్ను ఏ మాత్రమును విడువక్షలేని, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనయే చెప్పెను గదా! కాబట్టి ప్రభువు నాకు. సహాయుడు, నేను భయపడను, నరమాత్రుడు నాకేమి చేయగలడు అని మంచి ధైర్యముతో చెప్పగలవారమై యున్నాము" (హెబ్రీ 13:5-6). ఇది మనకొక గొప్ప భరోసా. 2 పేతురు 1:3 చదవండి.

**2. సహవాసముతో కూడిన ఆయన సన్నిధి** (The companionship in His Presence):

"అందుకు ఆయన-నా సన్నిధి నీకు తోడుగా వచ్చును" (నిర్గమ 33:14). ఈ నూతన సంవత్సరము అంతటిలో ఏమి జరగబోతుందో మనకు తెలియదు. ప్రతి క్రొత్త

సంవత్సరము ఆరంభంలో ఆర్థిక, రాజకీయ, వాతావరణము, మరెన్నో ఇతర అంశాల గురించి, భవిష్యత్తు గురించి ఏమేమో చెబుతుంటారు. యుద్ధాలు జరుగుతాయా? లేక శాంతి నెలకొని ఉంటుందా? పేదరికమా? లేక అభివృద్ధియా? పురోగతా? తిరోగతా? మునుపటి సంవత్సరము కంటే ఈ సంవత్సరము బాగుంటుందని కొందరు, బాగోదని మరికొందరు చెబుతుంటారు. కానీ ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు. కానీ ఒక్క సంగతి మాత్రము నాకు తెలుసు. ఆయన నన్నెన్నడు విడువడు. ఎడబాయడు. నీవు నిజముగా దేవుని బిడ్డవైతే నిన్ను కూడా విడువడు, యెడబాయడు He will never abandon you, He will not give up on you. యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మతగిన వాడు" (1కొరింథీ 1:9). దేవునితో సహవాసము చేసి చూడు నీకు శాంతి కలుగుతుంది, మేలు కలుగుతుంది (యోబు 22:21). మోషే దేవుని సన్నిధిని ఎక్కువగా ఆశించాడు (నిర్గమ 33:14). అబ్రాహాము, యెహోవా సన్నిధిలో బ్రతుకుతున్నాను అన్నాడు (ఆది 24:40). ఏలీయా–ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సన్నిధిలో నేను నిలువబడి యున్నాను అన్నాడు (1రాజులు 17:1). అవును యథార్థవంతులు ఆయన సన్నిధిని నివసిస్తారు (కీర్తన 140:13). "యెహోవాను వెదకుడి, ఆయన బలమును వెదకుడి. ఆయన సన్నిధిని నిత్యము వెదకుడి" (కీర్తన 105:4). ప్రభువు తన సన్నిధిని ఈ సంవత్సరము అంతా మనతో ఉంచుతాను అంటున్నాడు (మత్తయి 28:20).

3. నమ్మకమైన ఆయన వాగ్దానము (The confidence in His promise):

"ఆ మహిమ గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములువైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు" (2 పేతురు 1.4) ఆయన వాగ్దానాన్ని నమ్మాలి. కారణము వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు. (హెబ్రీ 10:23) వాగ్దానము పొందడానికి ఓరిమి కావాలి (హెబ్రీ 10:36). పరిశుద్ధ గ్రంథము నిండా వాగ్దానాలున్నాయి. పాత నిబంధనలో 23214, నూతన నిబంధనతో 7959 వాగ్దానాలున్నాయి. మొత్తము 31173. అని బైబిలు పండితులు లెక్కించారు. ఈ వాగ్దానాలను కనుగొని, వాటిని నమ్మి, ధ్యానించి స్వంతము చేసుకోవాలి. ఇవి ఘనమైన, విలువైన వాగ్దానాలని పేర్కొనబడ్డాయి. ఈ వాగ్దానాలు మనకు నమ్మకాన్ని ధైర్యాన్ని, బలాన్ని ఇస్తాయి. దేవుడు మనకు చేసిన వాగ్దానాలు:

1. దేవుడు తన వాగ్దానము చొప్పున ఇశ్రాయేలు కొరకు రక్షకుడగు యేసును పుట్టించెను (అపొ.కా. 13:23).

2. దేవుడు పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును నెరవేర్చెను (అపొ.కా. 2:33).

3. నిత్యజీవము అనుగ్రహింతుననునదియే ఆయన తానే మనకు చేసిన వాగ్దానము (1 2:25).

4. ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందుదును ( 1:12).

5. వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రించబడితిమి (ఎఫెసీ 1:13).

6. ఆయుష్షు పెరగడము వాగ్దానములతో కూడిన ఆజ్ఞలలో మొదటిది (ఎఫెసీ 6:2).

7. ఆయన వాగ్దానమును బట్టి కొత్త ఆకాశముల కొరకు క్రొత్త భూమి కొరకు కనిపెడుతున్నాము (2 పేతురు 3:13).

**4. ఆదరణతో కూడిన సంరక్షణ** (The comfort in His protection):

"అయితే ప్రభువు నమ్మదగినవాడు ఆయన మిమ్మును స్థిరపరచి దుష్టత్వము నుండి కాపాడును" (2థెస్స 3:3), అబ్రాహాము, మోషే, దావీదు, యెషయా,
యిర్మీయా వంటి భక్తుల జీవితాలు మనము ధ్యానిస్తున్నప్పుడు మనము ఆదరణ పొందుతాము. దేవుడు తానే మనకు ఓర్పును, ఆదరణను లేఖనాల ద్వారా దండము మనలను ఆదరిస్తుంది (కీరన 23:4). ఆయన విశ్వాసులకు అండగా ఉంటారు. దీనులను ఆదరించు దేవుణ్ణి మనము కలిగియున్నాము. రెండు కారణా ల ద్వారా అండగా దేవుడు మనల్ని ఆదరిస్తాడు. 1. మనమాయన పిల్లలము గనుక భూలోక తండ్రిలా ఆదరిస్తాడు. 2. కష్టాల్లో, శ్రమల్లో ఉన్నవారిని ఆదరించునట్లు మనల్ని ఆదరిస్తాడు. "నీతిమంతులకు యెహోవాయే సంరక్షకుడు" (కీర్తన 37:17). యోబు అంటున్నాడు "నీ సంరక్షణ చేత ఆత్మను కాపాడితివి" (యోబు 10:12). శరీరాత్మలకు ఆయనే సంరక్షకుడు, పోషించువాడు. "సంరక్షించువాడు లేకపోవుట ఆయన చూచెను మధ్యవర్తి లేకుండుట చూచి ఆశ్చర్యపడెను. కాబట్టి ఆయన బాహువు ఆయనకు సహాయము చేసెను" (యెషయా 59:16). ఈ నూతన సంవత్సరము అంతా మనకు సంరక్షకునిగా ఉండాలని ఆయన కోరిక. ఈ అద్భుతమైన నాలుగు సత్యాలు మన జీవితాలకు అన్వయించుకొని హృదయపు లోతుల్లోకి వాటిని వెళ్లనివ్వగలిగితే ఈ నూతన సంవత్సరములో మీరు భయము లేకుండా జీవించగలరు.

**ప్రార్థన:** దయగల మా తండ్రీ నీవు గత సంవత్సరాలలో నా పట్ల, నా కుటుంబము, సంఘము పట్ల చూపిన ఆదరణ, సంరక్షణ కొరకై స్తోత్రాలు నీవు అనుగ్రహించిన ఆశీర్వాదాల కొరకై వందనాలు. నిన్ను సంతోషపెట్టే విషయాలు నాకు బోధించు తండ్రీ, నీ నడిపింపు నేను కోరుకుంటున్నాను, విధేయుడనగుటకు నేను సిద్ధంగా ఉన్నాను తండ్రి! ఆమెన్.




# సమయమును పోనియ్యక



– పూడి జోసఫ్ జయబాబు

**ఉపోద్ఘాతం:** రోజులు గడుస్తున్నాయి. నెలలు దొర్లుకు పోతున్నాయి. సంవత్సరాలు క్రొత్తక్రొత్తగా వస్తూ పాతపాతగా వీడ్కోలు చెబుతున్నాయి. ఓ ప్రక్క వయసు పెరుగుతుంటే అంతే స్పీడులో ఆయుష్కాలము తరిగిపోతుంది. తనువు నేల ఒడిలో కలిసిపోయేందుకు చేరువవుతున్నాయి. సత్రములో బసలాగే లోకములో బ్రతుకులు కూడా తాత్కాలికము. అందుకే విశ్వాస వీరులైన వారు తాము భూమి మీద పరదేశులము, యాత్రికులమని ఒప్పుకున్నారు. ఉదాహరణకు యాకోబునే ఆలోచిద్దాము. " నీవు జీవించిన సంవత్సరాలెన్ని?" అని ఫరో అడిగిన ప్రశ్నకు "నేను యాత్ర చేసిన సంవత్సరాలు నూటముప్పై" అని యాకోబు సమాధానమిచ్చాడు. అవును....ఒక్కో సంవత్సరము గతిస్తుంటే గమ్యానికి ఒక్కో సంవత్సరము దగ్గరపడుతున్నామన్నమాట. ఇంతకీ చేరనున్న గమ్యము పరలోకమా ? నరకమా? అన్నదే మన ముందున్న ప్రశ్న.

ఓ విషయము గమనించాలి. యేసును రక్షకునిగా విశ్వసించి ఆయన కొరకు జీవిస్తున్నవారి పౌరస్థితి పరలోకమందున్నది. తాము ఈలోకములో జీవిస్తోనది తమ కలిమి, బలిమి, ఆరోగ్యము, ఆధిక్యతలను బట్టి మాత్రము కాదని వారికి తెలుసు. అనుదినము నూతనముగా పుట్టే కృపగల దేవుని వాత్సల్యతయే తమ మనుగడకు ఆధారమనే గ్రహింపు వారికుంటుంది. అందుకే సమయాన్ని వృధాగా పోనియ్యడానికి ఇష్టపడరు. సద్వినియోగపర్చుకుంటూ జ్ఞానయుక్తంగా నడుచుకోవాలని చూస్తారు.

సోదరుడా! సోదరీ! క్రొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవడము మనకు క్రొత్తేమీకాదు. అయితే ఆత్మీయముగా అంతకంతకు ఫలిస్తున్నామా? లూకా 13:6-9 లో చెప్పబడిన ఉపమానము చూడండి. యజమానియైన తండ్రి మనల్నుగూర్చి ఏమనుకొంటున్నాడోగదా? "ఈసంవత్సరము కూడా ఉండనిమ్ము" అన్నతోటమాలి, యేసు విజ్ఞాపన ఫలితమే నూతన సంవత్సర ప్రవేశమని భావిస్తున్నావా? అప్పుడే సమయము విలువ గ్రహించడానికి వీలుంటుంది. దేవుని ఉచిత కృపను బట్టి మనకనుగ్రహింపబడుతున్న సమయము మన ఇష్టానుసారముగా వ్యర్ధపర్చడానికి కాదు. దేవుని ఇష్టాన్ని నెరవేర్చడంలో సద్వినియోగపర్చాలి. ఫలించాలి. "ఫలించిన సరి, లేనియెడల నరికించి వేయుమ'ని యజమాని తోటమాలితో అన్నమాటలు గమనార్హము. ఇంతకీ మన స్థితి ఏలాగుంది? కాలము విలువ తెలియక కాలక్షేపము చేస్తున్నామా?

జాగ్రత్తపడాలి. జ్ఞానయుక్తముగా నడుచుకోవాలి. సమయాన్ని సద్వినియోగము చేయాలి. 'ఇదెలా ?' అన్న ప్రశ్నకు జవాబుగా ముఖ్యమైన మూడు అంశాలను క్లుప్తంగా ధ్యానిద్దాము.

**1) వాక్య ధ్యానం:** విశ్వాసి అనుదినము వాక్యాన్ని ధ్యానించాలి. శరీరపోషణకు ఆహారాన్ని తీసుకొన్నట్లే ఆత్మ పోషణార్థమై క్రమంగా వాక్యాన్ని ధ్యానించాలి. వాక్య ధ్యానంలో దేవుడు మనతో మాట్లాడుతాడు. ఈ సందర్భంలో 'జీవహారము నేనే"... అన్న యేసు మాటల్లోని ఆత్మీయ భావాన్ని అర్థము చేసుకోవలి. యోహాను 1:1,14 చూడండి. మనము దేవుని వాక్కులు భుజించాలి. 'నీ మాటలు నాకు దొరకగా నేను వాటిని భుజించితి...' యిర్మీయా 15:16 'నీవాక్యములు నా జిహ్వకు ఎంతో మధురములు. అవి నా నోటికి తేనె కంటె తీపిగా నున్నవి' కీర్త 119:103. అయితే అనేకులకు దేవుని వాక్కులు రుచించడము లేదు. వారు కల్పనా కధలకు చెవి నిస్తున్నారు. దీనికి గల కారణము వారిలో నిలిచియున్న పాపరోగమే. రోగపీడితునికి ఎంత మధురమైన పదార్థాలైతే మాత్రం రుచిస్తాయి చెప్పండి. యేసు సిలువ పాద సన్నిధిలో పాపాలకై పాశ్చాత్తాపపడి ఆయన్ను స్వకీయ రక్షకునిగా స్వీకరించిన వారికే తెలుస్తుంది. దేవుని వాక్కుల్లోని మాధుర్యము. 'నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను' అన్న భక్తుల మాటలు ఆలోచింపదగ్గవి. దేవుని వాక్యము జీవము గలది.." జీవింపచేసేది.. బాధలో నెమ్మది కలిగించేది.. ఎల్లప్పుడూ నిలిచేది. అద్దములో మనల్ని మనము చూసుకోగల్గినట్లే.. వాక్యపుటద్దములో మన బ్రతుకులు తేటతెల్లముగా కనబడతాయి. ఉపదేశించుటకును, ఖండిచుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైంది వాక్యము. దేవుని వాక్యాన్ని ధ్యానించాలి. వినుటకు వేగిరపడాలి.. తోటి వారితో పంచుకోవాలి. ఇంతకీ నీ అనుభవమేంటి ? అనుదినము క్రమంగా దేవుని వాక్యాన్ని ధ్యానిస్తున్నావా?

**2) ప్రార్థన:** విశ్వాసి జీవితము ప్రార్థనానుభవంతో నిండి వుండాలి. మనము దేవునితో మాట్లాడటము ప్రార్థన. ఎవరైనా అధికారితో మాట్లాడాలంటే పర్మిషన్ కావాలి. తీరా పర్మిషన్ దొరికినా, గంటల తరబడి బాధంతా చెప్పుకుంటానంటే కుదరదు. చెప్పేదేదో నాలుగు ముక్కల్ల చెప్పినట్లుగా త్వరత్వరగా చెప్పేసి వచ్చేయాల్సివుంటుంది. అయితే, సర్వాధికారియైన దేవుడు ఏ అనుమతి లేకుండా ఎంతసేపైనా తనతో మాట్లాడే అవకాశము అయోగ్యులమైన మనకిస్తుంటే.. ప్రార్థించేటంత తీరిక మాకెక్కడిదన్నట్లున్నారు చాలామంది. ఎంతవిచారకరము! విశేషమేమిటంటే, మనము ప్రార్థించుట కంటె మన ప్రార్థనలు ఆలకించడానికి దేవుడు ఎక్కువ సిద్ధంగా ఉన్నాడు. దీనికి గల కారణము ఆయనకు మనయెడల గల ఆశ్చర్యకరమైన ప్రేమ.

యేసు ప్రార్థనా జీవితము ఆశ్చర్యభరితము.. పెందలకడనే లేచి ప్రార్థించిన అనుభవము యేసుది. రాత్రంతా ప్రార్థించిన అనుభవము యేసుది. సిలువ యజ్ఞానికి ముందు యేసు

గెత్సేమనేలో ప్రార్థించాడు. మానవుల రక్షణార్థము చేసిన సిలువ యాగాన్ని ప్రార్థనతో ప్రారంభించి.... ప్రార్థనతో కొనసాగించి... ప్రార్థనతో ముగించాడు యేసు. దీన్నిబట్టి ప్రార్థనకున్న ప్రాముఖ్యత ఎంతటిదో మనము తేలిగ్గా గ్రహించవచ్చు. అందునా ప్రభువు వచ్చు సమయము ఆసన్నమవుతున్న దినాల్లో ఉన్నాము. యేసు పదేపదే హెచ్చరించిన ప్రకారము మెలకువగానుండి ప్రార్థించవలసిన వారమైయున్నాము. శోధనలో పడకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థించడము నేర్చుకోవాలి. యేసు మహిమతో వచ్చునప్పుడు ఆయన యెదుట నిలువబడుటకు శక్తిగల వారమగునట్లు ఎల్లప్పుడూ ప్రార్థన చేస్తూ మెలకువగా ఉండాలి. మనము ప్రార్థించేది సర్వోన్నతుడైన దేవునికి గనుక ప్రార్థనా శక్తి ఎంతో గొప్పది. నీ ప్రార్థనానుభవం ఏస్థాయిలో ఉంది? ఒకసారి ఆలోచించి చూడు. క్రీస్తు రాకడ కొరకు ఎదురుచూస్తున్న ప్రతి విశ్వాసి నూతన బలాన్ని పొందుచూ.. వాక్యధ్యానము, ప్రార్థన రెండు రెక్కలుగా గలిగి పక్షిరాజులవలె ఆధ్యాత్మిక అనుభవాల్లో పైపైకి ఎగిరే అనుభవము కలిగి ఉండాలి.

**3) ప్రేమ:** దేవుడు మనతో మాట్లాడుతూ.. మనము దేవునితోమాట్లాడుతూ.. ఇలా పెంపొందే సహవాస ఫలితమే ప్రేమ. దేవుడు ప్రేమా స్వరూపి గనుక ఆయనతో సహవాసము విశ్వాసి హృదయములో దైవికమైన ప్రేమ చోటుచేసుకోడానికి కారణమవుతుంది. దేవుని యెడల మనకున్న ప్రేమ పొరుగువారి పట్ల మనము చూపుతున్న ప్రేమలో కూడా రుజువు కావాల్సివుంది. పగ, ద్వేషం, అసూయ, కలహం మొదలగు అవలక్షణాలు వేటికీ మన హృదయాల్లో తావివ్వకూడదు. లేమిలో ఉన్న ఎవరికైనా ఆదరించి ప్రేమతో చేసే సాయము తనకు చేసినట్లే అని ప్రభువు చెబుతున్నాడు. ఒకరినొకరు ప్రేమింపవలెన్నది ప్రభువిచ్చిన క్రొత్త ఆజ్ఞ. ఆయన మనల్ని ప్రేమించినట్లే మనము ఒకరి యెడల ఒకరము ప్రేమ కలిగి ఉండాలి. (యోహాను 13:34). దైవాజ్ఞల సారము ప్రేమ. ప్రేమ కలిగి యుండుటకు ప్రయాసపడాలి. (1 కొరింథీ 14:1). యేసు సిలువ త్యాగములో వెల్లడైన దేవుని ప్రేమకు సాటియైన ప్రేమ ఇంకేముంది. చెప్పండి. అనిర్వచనీయమైన సిలువ ప్రేమ మాధుర్యము తెలిసిన వ్యక్తిగా ఆ నీ పొరుగువారి యెడల నీవెలాంటి ప్రేమను చూపగలుగుతున్నావు ?

**ముగింపు:** ప్రియ సోదరుడా! సోదరీ ! పొట్టు గాలికి ఎగురునట్లు సమయము గతిస్తోంది. రేపేమి సంభవించనుందో మనకు తెలియదు. ఇదే అనుకూల సమయము. నేడు అనబడు సమయముండగానే యేసును విశ్వసించి ఆయన్ను ఆశ్రయించువారు ధన్యులు. సమయాన్ని పోనియ్యక వాక్యధాన్యంలో, ప్రార్థనలో, ప్రేమ కార్యాల్లో సద్వినియోగము చేద్దామా? అట్లైన, దేవుని సంపూర్ణ సహవాసమనుభవించులాగున ఆయన నిత్యసన్నిధికి వారసులము కాగలము.

**దేవుడు మీకుతోడై యుండునుగాక!**




# దైవచిత్తాన్ని హృదయ పూర్వకంగా స్వీకరించే ధన్యత.




మెంటే దయారాజగిరి

నిడదవోలు 9985882920


ప్రశస్తమైన ప్రభవు నామము పేరిట ఎల్లరకూ వందనాలు. నేటి మన ధ్యాన వాక్య భాగము 2 సమూయేలు 7: 17-29 2. ఇది దావీదు జీవితానికి సంబంధించిన ఒక సంఘటన. దావీదు సుమారుగా క్రీ.పూ 1010 నుంచి 970 వరకూ ఇశ్రాయేలుకు రాజుగా పరిపా లించాడు. దావీదు ఒక శూరుడు, మరియు వివేకవంతుడైన రాజు కవి, మరియు గాయకుడు కూడా. పరిశుద్ధ గ్రంథములోని కీర్తనల గ్రంథములో కొన్ని కీర్తనలు దావీదు రచించాడు. అవి ఎక్కువ శాతము దావీదు జీవిత సంఘటనలను గూర్చి వ్రాయబడ్డాయి. మనము కూడా ఈ కీర్తనలను పఠిస్తూ, ధ్యానిస్తూ వుంటే Life & Related గా అన్పిస్తాయి. ఈ కీర్తనలు మనకు నెమ్మదిని, ఆదరణను, దేవునితో సత్సంబంధాల కొనసాగింపును కల్గిస్తాయి. మనస్సుకు ఊరట, ధైర్యము, శాంతి, సమాధానము అనుగ్రహిస్తాయి. మనము, గ్రంథములో పఠిస్తున్నప్పుడు ఇతర పాటాలతో పాటు ఒక్క కీర్తన అయినా చదువుకొని ఆనందిస్తాము. అంత ప్రత్యేకత వుంది కీర్తనల గ్రంథములో. నేటి మన ధ్యానాంశముపై భాగములో చూస్తే దావీదు పొందుకున్న ఆశీర్వాదాల వివరణ మనకు కన్పిస్తుంది. ఆ కాలములో సాతాను ప్రవక్తగా వున్నాడు. వివేకవంతుడైన, దైవభయము కలిగి రాజుగా దావీదు సాతాను ప్రవక్త మాటలను లక్ష్యపెడుతున్నాడు. ఆయన ద్వారా దైవ సందేశాలను వింటూ వాటికి విధేయత చూపుతున్నాడు. ఇది దావీదు వివేకానికి ఒక సూచన ధ్యానాంశము ముందు సందర్భము ఏమంటే ఆశీర్వాదము పొందుకున్న దావీదు ఎంతో ఘనమైన నగరములో కాపురము చేస్తున్నాడు. అయితే దేవుని నిబంధన మందసము డేరాలో వుండటము సహించలేకపోతున్నాడు. మందిర నిర్మాణము గురించి సాతాను తో ప్రస్తావించాడు సాతాను అందుకు సమ్మతించాడు. దావీదును మందిర నిర్మాణము పూనుకోమన్నాడు.

బయలుదేరని వాడికి గమ్యంతో పనేమీ వుండదు.

ప్రవక్తలు దైవ వాక్కును ప్రకటిస్తారు. కానీ సాతాను ప్రవక్త దైవ సందేశము అందుకొక ముందే దావీదు చెప్పిన దానికి సమ్మతించాడు. కానీ, దైవవాక్కు దర్శన రీతిగా ప్రత్యక్షమైన తరువాత, తన తప్పును సరిదిద్దుకున్నాడు, దేవుని వాగ్దానాన్ని, సందేశాన్ని దావీదుకు తెలియ చేసిన సందర్భము మన ధ్యాన వాక్యములోని ఒక భాగము.

దేవుని బిడ్డలు, దేవుని యొద్ద విచారణ చేయకుండా ఎలాంటి నిర్ణ యాలు తీసుకోరాదు. ప్రవక్తల కాలములో దేవుడు వారితో Direct గా మాట్లాడేవారు నేటి కాలములో దేవుడు తన చిత్తాన్ని మన మనసులో ఒక ఆలోచనగా పుట్టించి స్థిర పరుస్తాడు. దేవుని వాక్కు మనకు ప్రత్యక్షేమయ్యే తీరు ఇది. నీతి యుక్తమైన, ధర్మ బద్ధ మైన, అందరికీ మేలుకరమైన, ఉపయుక్తమైన, అంగీకార యోగ్యమైన నిర్ణయాల కొరకు, మనము ప్రార్థన ద్వారా, ఆయన మొద్ద విచారణ చేసినప్పుడు దేవుడు మనకు తెలియ చేస్తాడు. మనము స్వంత ఆలోచనకు తావివ్వక, దైవ చిత్తాను సారంగా మనము తీసుకునే నిర్ణయాలు. మంచి పలితాన్ని ఇస్తాయి. అవి మనలను దేవునితో సమీ పస్తులుగా చేస్తాయి దేవుని వద్ద విచారణ చేయకుండా నిర్ణయము తీసుకున్న సాతాను వంటి ప్రవక్తే తన తప్పును సరిదిద్దుకోవలసి వచ్చింది. సామాన్యులుగా మనము ఎంతగా దెవ చిత్తము కొరకు విజ్ఞాపన చెయ్యాలో తెలుసుకుందాము దావీదు గుణగణాలను పరిశీలిస్తే, చాలా సందర్భాలలో ఆయన జీవితము మనకు ఆదర్శ ప్రాయముగా అన్పిస్తుంది. దావీదు యొక్త భక్తి విశ్వాసాలు, తనపాపము పట్ల అవగాహన, పాపాన్ని గుర్తించగలగటము, పశ్చాత్తాపము, ఆయన చేసిన విజ్ఞాపన ఒప్పుదల ఇవన్నీ మనకు చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తాయి. పాపచింతన, యదార్థమైన ఒప్పుకోలు, పాప ఫలితంగా శిక్షను స్వీకరించడము, తద్వారా హృదయశుద్ధి చేసికొని దేవుని సన్నిధిలో పాపక్షమాపణ పొందుకున్న ధన్యుడు దావీదు దేవుని గద్దింపును, శిక్షకు లోబడి సరిచేసుకొని, ఉన్నతముగా జీవించిన ధన్యుడు దావీదు ధ్యానాంశము పై భాగములో సాతానుకు దర్శన రీతిగా దేవుడు తెలయజేసిన విషయాన్నీ దావీదుకు తెలియ చేసాడు. ఆ దర్శన అంశాలు ఏమంటే

దావీదు సంతానాన్ని దీవించి, వారి రాజ్య సింహాసనాన్ని స్థిరపరచి, మందిర నిర్మాణానికి వారికి అమమతిని ఇచ్చి, దొరికి తన కృపను చిరకాలము అనుగ్రహిస్తానన్న గొప్ప వాగ్దానాన్ని నాతాను, దావీదుకి తెలియచేసాడు.

నాతాను ద్వారా దేవుని సందేశాలను, వాగ్దానాన్ని తెలుసుకున్న దావీదు వెనువెంటనే దేవుని సన్నిధిలో కూర్చుండి, ఒక గొప్ప ప్రార్ధ న చేస్తాడు. దావీదు దేవునిని ఎంతగా ప్రేమిస్తున్నాడో ఈ ప్రార్ధన ఎలాంటిది అంటే. తగ్గింపు స్వభావంతో చేసే ప్రార్థన. నేర్చుకుందాము డావీదు ప్రార్థనతో ఆ విషయాన్ని శూరుడైన రాజగా అతిశయంతో, ధీమాతో, టీవితో దేవునికి విజ్ఞాపచేయలేదు. విరిగి, నలిగిన మనస్సుతో, దైవ సన్నిధిలో తనను తాను తగ్గించుకుని ప్రార్థిస్తున్నాడు. విరిగినలిగిన మనస్సే దేవునికి ఇష్టమైన దావీదు మనకు ఆదర్శము మన ప్రార్థన సుంకరి ప్రార్థన వలె వుండాలి. భయముతో, ఒణుకుతో, దైవచిత్తాను సారముగా, తగ్గింపు స్వభావంతో ప్రార్థించాలని నేర్చుకుందాము భక్తి మనలో అతిశయాన్ని, అహంకారాన్ని, పెంచరాదు భక్తి మనలో ప్రేమకు, పవిత్రతను, వినయము, విధేయతలను తగ్గింపు స్వభావాన్ని మంచితనాన్ని, వివేకాన్ని, విచక్షణా జ్ఞానాన్ని పెంచాలి. రాతి గుండెలను సరి చేసుకొని మాంసపు గుండెలుగా మార్చుకుందాము. తిరస్కారబుద్ధిని విడనాడదాము. మన విజ్ఞాపన కన్నీటితో కూడినదై వుండాలి. నీతి మంతుని ప్రార్ధన బహుబలమైనది. నీతి, న్యాయాలతో, ధర్మబద్ధంగా దేవుని ప్రార్థించే వారముగా వుందాము. దైవ చిత్తాను సారమైన ప్రార్థన, దేవభక్తునిగా చేసే ప్రార్థన తప్పక ఫలిస్తుంది.

దావీదు ప్రార్థన కృతజ్ఞతాస్తుతితో కూడిక ప్రార్థనగా వుంది. తాను గొర్రెల కాపరిగా వున్నప్పుడు, దేవుడు ఆయనను అభిషేకించి, ఘనునిగా, గొప్పరాజుగా, మరియు జ్ఞాన వివేకములుగల ఆత్మ పూర్ణునిగా చేసినందుకు దావీదు. ఎల్లవేళలా దేవునికి కృతజ్ఞత కలిగి వున్నాడు తన పూర్వ స్థితిని తాను ఎన్నడూ మరువలేదు. తనస్థితిగతులను మాటి మాటకి జ్ఞాపకము చేసుకుంటూ, తనను తాను తగ్గించు కుంటూ, దేవునికి అనుదినమూస్తుతి చెల్లిస్తు న్నాడు. నీవు నన్ను హెచ్చించుటకు నేనే పాటి వాడను? నా కుటుంబము ఏ పాటిది ? అంటున్నాడు తన పూర్వస్థితిగతులును

దావీదు, తన బిడ్డలకు అవగాహన – పరుస్తూ వుండి వుంటాడు. మనము మన పూర్వ స్థితి ఎన్నడూ మరచి పోవద్దు.వారి బిడ్డలకు తమ కుటుంబ నేపథ్యము గురించి, తమ స్థితి గతులను గురించి వారు దీవించే విధానము గూర్చి ఎప్పుడూ తెలియ చేస్తూ వుండాలి. దేవుడు అన్యాయస్థుడు కాడు. శ్రమపరచిన కొలదీ అధికముగా దీవించు దేవుడాయన, ఇరుకులో విశాలత కలుగచేయు వాడాయన. పెంట కుప్పల మీద నుండి దీనులను పైకి లేవనెత్తు వాడాయన మనము తగ్గింపు స్వభావము కలవారమై, బిడ్డలను తగ్గింపు స్వభావాన్ని నేర్పేవారంగా వుండాలి. అప్పుడే వారు దేవుని భద్రతలో వుంటారు.

ఆలయాన్ని నిర్మించాలని దావీదు ఆశయము కానీ అది తమ చిత్తంలో లేదు. ఈ విషయాన్ని, నాతానుకు తెలియ చేసి, ఆయన ద్వారా దావీదు కు తెలియచేసాడు. దావీదు నిరాశ పడక, దైవ చిత్తాన్ని అవగాహన చేసికొన్నాడు తన కిచ్చిన వాగ్దానాన్ని బట్టి సంతోషించి దేవునికి స్తుతులు చెల్లించాడు. మనమునూ మన జీవితములో ఏది వున్నా లేకున్నా, మనకు కలిగి యున్న స్థితియందు సంతృప్తి కలవారముగా, ఆనందించు వారముగా, దైవ చిత్తాన్ని గౌరవించు వారముగా జీవించాలి ..

దేవుడు దావీదు కిచ్చిన వాగ్దానములోని అంశము.

1. వీరు సంతానము కలుగ చెస్తాను 2. నీ సంతానాన్ని హెచ్చిస్తాను. వారి

రాజ్యాన్ని స్థిరపరుస్తాను: వి.వి సంతానానికి తండ్రినై వుంటాను. 4. నీ సంతానము తప్పు చేస్తే శిక్షిస్తాను కానీ నాశనము చేయను .

ఈ వాగ్ధానాన్ని బట్టి తండ్రిగా దావీదు ఎంతగానో సంతోషించి వుంటాడు. బిడ్డలు మనకి దేవుడిచ్చిన వరముల ప్రేమ చాలా అద్భుతమైనది. అది ఒక ఆశ్చర్యము. పిల్లలు – అవిధేయులైనా, తిరుగుబాటుదారులైనా, Parents వారి పట్లు. శాశ్వత ప్రేమను కనబరుస్తూనే వుంటారు. Parents, బిడ్డల" అనుబంధం దేవుడు ఏర్పరచిన బంధం. దానిని కాపాడు కొనవలసిన బాధ్యత ఇరువురికీ వుంది. బిడ్డలు ఒకరి పట్ల ఒకరు చూపించాల్సిన Love and Care అదేదో త్యాగంలా feel అవ్వకూడదు. ఒక

Responsibility ఇవ్వల్సిందే. దేవుడు, పాపులమైన మన మీద. చూపుతున్న ప్రేమకన్నా ఇది ఎక్కువేమి కాదు. లోకములో దేవుడు మనకిచ్చిన ఈ Human Relations భద్రంగా కాపాడుకోవడము మన బాధ్యత. కర్తవ్యము. దుర్దినాలలో వున్నాము. ప్రేమలు చల్లారి పోతున్నాయి. మైకము ఎన్నో దారుణాలు చూస్తున్నాము వింటున్నాము. దేవుని ప్రేమతో ఒకరి నొకరము ఆదరించు కోవాలి. పౌలు ఎఫెసీ సంఘా నికి, రాస్తూ, కొన్ని హెచ్చరికలు రాసాడు. ఎఫెసీ 6 : 1-9 వాగ్దానముతో కూడిన ఆజ్ఞాలను ఈ సంఘానికి తెలియ చేస్తున్నాడు. నీకు మేలు కలుగునట్లు, నీ తండ్రిని తల్లిని సన్మానింపుము. అప్పుడు నీవు భూమి మీదు దీర్ఘాయుష్మంతుడవుఅగుదువు. దైవ, సంతానానికి మేలుకరమైన నీవు దీర్ఘాయుడవు కావాలంటే నీ తల్లి దండ్రులు నిమ్న బట్టి సంతోషించాలి. ప్రియమైన పిల్లలారా! ఇది మాకు హెచ్చరిక. ఇది ప్రభువుకి. ఇష్టమైన ధర్మకార్యము. మిమ్మును బట్టి, కన్నీరు పెట్టే స్థితిలో ఎప్పుడూ వుండరాదు. దేవుని తర్వాత, మీ మంచిన ఆశించేవారు కన్న తల్లి దండ్రులే. తల్లి దండ్రులకు ఇక్కడ ఒక హెచ్చరిక వుంది. మీ పిల్లలకు? కోపము రేపవద్దు. దేవుని భయములోనూ, శిక్షలోనూ పెంచాలి. వివేకము, విచక్షణా జ్ఞానము లేని కొందరి విషయములో చెప్పబడిన మాట ఇది. స్వార్ధముతో బిడ్డల జీవితాలను నాశనము చేసేవారు. లేకపోలేదు. అలాంటి వారికి చెప్పబడిన పెచ్చరికలు. బిడ్డల కోసమే జీవిస్తారు. బెత్తము వాడినివాడు తన కుమారునికి విరోధి, అవసరము కొద్ది శిక్షించాలి. కుమారుని ప్రేమించాలి. గర్జించాలి. శిక్షించాలి. అప్పుడు వాడు గొప్పవాడు అవుతాడు. తల్లిదండ్రులకు, బిడ్డలు విధే యులుగా వుండాలి. వారు తప్పక ఈ లోకములో వర్ధిల్లుతారు నేటి రోజుల్లో, మనకున్న చిన్నదైన చెయ్యలేక పోతున్నాము. కలవర పడుతున్నాము. అవిధేయులైన బిడ్డల విషయాన్ని, దేవుని చేతులకు అప్పగించాలి. బాగా కనిపెట్టాలి. క్రింది వచనాలలో దాసులకు యజమా నులకు కూడా హెచ్చరికలు వున్నాయి. ఎవరమైననూ, దేవచిత్తాన్ని హృదయ పూర్వకంగా నెరవేర్చు వారమై వుండి దేవ దేవునికి పాత్రులము కావాలి. మనమందరము దేవునికి విధేయులుగా వుండాలి.

మందిర నిర్మాణ విషయములో దైవ చిత్తాన్ని సాతాను ప్రవక్త ద్వారా ఎరిగిన

తరువాత దేవునిని స్తుతించి, ఘనపరుస్తున్న ధన్యుడు దావీదు. దెవచిత్తానికి అంగీకార యోగ్యమైన ప్రవర్తన దావీదు లో మనము చూస్తున్నాము. మనము అనుకున్నది అనుకున్నట్టు జరుగక పోతే, మనము చాలా నిరాశా నిస్పృహలకు లోనవుతాము. కానీ దైవచిత్తాన్ని అంగీకరించడము దావీదు. జీవితము ద్వారా నేర్చుకోవాలి. దావీదు ప్రార్థిస్తూ దేవునిని ఘనపరుస్తున్నాడు. స్తుతిస్తున్నాడు. తనను తాను తగ్గించుకుంటున్నాడు. ఆయన వాగ్దానాన్ని విశ్వసిస్తున్నాడు. తన జీవితము మీద ఆయన పూర్ణ అధికారానికి ఒప్పుకుంటున్నాడు. నీదాసుడనైన, నా కుటుంబము నిత్యమూ నీ పన్నిధిని వుండునట్లుగా దీనిని ఆశీర్వదించుము. నీ ఆశీర్వాదము నొంది నా కుటుంబము నిత్యమూ నీ సన్నిధిని వుండునట్లుగా దానిని ఆశీర్వాదింపబడును గాక అని ప్రార్థిస్తున్నాడు. దావీదు ప్రార్ధన మనకు ఆదర్శము. మనము కూడా ప్రతి రోజూ ఇలాంటి ప్రార్ధన ఆయనకు సమర్పించాలి. దావీదువలె, ఆయన వాగ్దానములను విశ్వసించు వారముగా వినయ విధేయత, తగ్గింపు స్వభావంతో ఆయనకు విజ్ఞాపన చేసేవారముగా, దైవచిత్తానికి విధేయులమై, ఆయనకు ఎల్లవేళలా ఘనపరచి, స్తుతించేవారముగా జీవించాలి. హృదయపూర్వకంగా, అతిక్రమాలను ఒప్పుకొని, పాపక్షమాపణ పొంది, ఆయనకు అంగీకార యోగ్యులుగా జీవించాలి. అప్పుడు, మనము మన సంతానము దీవించబడి భద్రపరచబడతాము. దేవుడు మన జీవితాలకు అను గ్రహించిన ఈ నూతన సంవత్సరమంతా ఆది నుండి అంతము వరకూ, ఆశీర్వాదాలతో మనలను నింపును గాక ఆమేన్.

**నూతన సంవత్సర శుభాకాంక్షలతో**

**పుస్తకాల పరిచర్య :**



ప్రియతమ జోషి అన్నగారు వచనం వెంబడి వచనం ధ్యానాలలో పరిశుద్ధ గ్రంథము నుండి ఆదికాండము, ప్రకటన గ్రంథము పుస్తక రూపములో సిద్ధంగా ఉన్నవి కావలసిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి. 9848038767, 9848876666






# నూతన వత్సర నిర్ణయము



శ్రీమతి బి. విమలారెడ్డి

***Happy New Year*** ! పాఠకులందరికీ నూతన వత్సర శుభాకాంక్షలు. నాకు తెలిసినంతవరకు అందరూ నూతన సంవత్సరంలో నూతన నిర్ణయాలు తీసుకొంటూ ఉంటారు. సంవత్సరాంతము వరకు ఆ నిర్ణయము పై నిలబడతారా లేదా అనే అనుమానము ప్రక్కన పెట్టి నిర్ణయమంటూ తీసికొంటే, దానిని కొనసాగించమని పరిశుద్ధాత్మ దేవుని అడిగితే ఆయన తప్పక మనకు కావలసిన సహాయము, శక్తిని ఇస్తాడు.

ఈ క్రొత్త సంవత్సరములో నాకు వచ్చిన ఒక తలంపు మీ ముందు ఉంచుచున్నాను. మీకు ఇష్టమైతే ఈ సలహా తీసుకొండి, దేవునిని సంతోషపెట్టండి. మన కొరకు ప్రాణం పెట్టిన యేసయ్యను సంతోషపెట్టుట మన భాధ్యత కాదా !

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 13:12-16 వరకున్న వాక్యభాగము చదువుకుందాము ."కావున యేసు కూడ తన స్వరక్తము చేత ప్రజలను పరిశుద్ధపరచుటకై గవిని వెలుపట శ్రమపొందెను. కాబట్టి మనమాయన నిందను భరించుచు శిబిరము వెలుపలికి ఆయన యొద్దకు వెళ్లుదము, నిలువరమైన పట్టణము మనకిక్కడ లేదు గాని, ఉండ బోవుచున్న దాని కోసము ఎదురుచూచుచున్నాము కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదము. ఉపకారమును ధర్మమును చేయ మరచిపోకుడి, అట్టి యాగములు దేవుని కిష్టమైనవి. "

నిత్యత్వము కొరకు జీవించాలంటే అవసరమైన అయిదు అంశాలు ఇక్కడ కనపడుతున్నాయి. రక్షించబడిన మనమంతా నిత్యత్వములో దేవుని రాజ్యములో ప్రవేశించాలనే గమ్యము కలిగియున్నాము గదా ! రెండవ రాకడ సమీపించే కొద్దీ ఈ కోరిక మనకు అధికము కావలసియున్నందున ఈ సంగతులు తెలుసుకొనుట చాలా అవసరము. 13వ అధ్యాయము 9-11 వచనములలో ఇహలోక పరమైనవి ఆచరిస్తే మన జీవితము వ్యర్థమవుతుందని చెప్పబడి ఉంది. అందుకే ఈ వాక్య భాగము "కాబట్టి అను పదముతో మొదలు పెట్ట బడి ఉంది. ఈ నాలుగు వచనములు వివరంగా ధ్యానించుకొని కొన్ని నిర్ణయాలు తీసుకుందాము.

1) 12, 13 వచనములలో సంఘముగా విశ్వసుల మందరము ప్రత్యేకముగా జీవించాలి అని చెప్పబడి ఉంది. ఆ కాలము లోని యూదులు ధర్మశాస్త్ర ప్రకారము ఆచారాలు పాటించాలని చెప్పివారు కాని యేసు ప్రభువు తన బోధల ద్వారా మతాచారాలు వేషధారణకు దారితీస్తాయని హెచ్చరిస్తూ వచ్చాడు. పాతనిబంధన కాలము నాటి యూదులు, వారి యాజకులు శిబిరము వెలుపట, పాపానికి దూరంగా దహనబలులు అర్పించేవారు. అదే విధంగా యేసు ప్రభువు గవిని వెలుపట సిలువ వేయబడ్డాడు. శిబిరముగాని, గవిని గాని లోపట ఉన్నదంతా పాడైన విలువలు, మతాచారములు. అందుకే ఈనాడు మనము కూడా మన చుట్టూ ఉన్న కల్మషమును వీడి వెలుపటికి రావాలని అర్థము చేసు కోవాలి. క్రైస్తవులు ఎప్పుడూ ప్రత్యేకించబడిన వారే, యాకోబు 1:27 లో చెప్పబదినట్లు "ఇహలోక మాలిన్యము తనకంటకుండ తన్ను తాను కాపాడు కొనుటయే" నిజమైన భక్తి. ప్రభువును వెంబడించే వారంతా పాపమునకు దూరంగా ఉండాలి. మన ప్రభువు గవిని వెలుపట శ్రమ పొందిన విధంగా విశ్వాసులు ఆత్మీయంగా ఎదగాలంటే పాపము చేసేవారి పరిధి నుండి బయటకు రావాలి. కీర్తన 1:1 లో కీర్తనా కారుడు చెప్పినట్లు దుష్టుల ఆలోచన చొప్పున నడవక, పాపుల మార్గములో నిలువక, అపహాసకులు కూర్చున్న చోట కూర్చోకుండా ఉండాలి. 13 వ వచనములో చెప్ప బడినట్లు మనము క్రైస్తవులముగా ఇహలోక పరమైన ఆచారాలకు లొంగిపోకుండా క్రీస్తులాగా నిందలు భరిస్తూ మనుష్యుల చేత తిరస్కరించబడాలి. యేసయ్యను ఏ విధంగా తిరస్కరించారో, అదే విధంగా ఆయనను వెంబడించే వారి కందరికీ శ్రమలు, నిందలు తప్పవని ప్రభువే చెప్పాడు.

పౌలు గలతీ 4 : 9,10 లో చెప్పినట్లు "మీరు దేవునిని ఎరిగిన వారును, మరి విశేషముగా దేవుని చేత ఏర్పరచబడిన వారునై యున్నారు గనుక, బలహీనమైన వియు నిష్ప్రయోజనమైనవియునైన మూల పాఠముల తట్టు మరల తిరుగనేల? మునుపటి వలె మరల వాటికి దాసులైయుండ గోరనేల మీరు దినములను, మాసములను, ఉత్సవకాలములను, సంవత్సరములను ఆచరించు చున్నారు." అందుకే అటువంటి వాటి జోలికి పోవద్దండి అంటున్నాడు. ఎఫెసీ 2: 2,3 వచనములలో లోకప్రమాణాలు వదిలివేయ మనియు, 2 కొరింథీ 6:14-18 లో " అవిశ్వాసులతో కలిసి ఉండవద్దనియు చెప్పాడు. ప్రత్యేకంగా జీవించాలనే నిర్ణయం తీసికొంటే ప్రవాహంలో కొట్టుకొని పోకుండా, ప్రవాహానికి ఎదురీదాలి.

2) 13:13 వ వచనములోనే శిబిరము వెలుపట "ఆయన యొద్దకు " వెళ్లాలి అంటున్నాడు. అంటే ఆయనను హత్తుకొని జీవించాలి, ఆయనతో అంటుకట్టబడి ఆయన

కొరకు ఫలించాలి. ఆయన ప్రేమను కలిగి ఉండి ఆయన మహిమార్థము జీవించాలి. అనుక్షణము ఆయన సారూప్యము లోకి మారాలనే ఉద్దేశంతో అదుగులు ముందుకు వేయాలి. పౌలు కొలస్సీ 3:2 లో చెప్పినట్లు “పై నున్న వాటి మీదనే గాని, భూ సంబంధమైన వాటి మీద మనస్సు పెట్టు కొనకుడి’. పై నున్న వాటి మీద మనస్సు పెట్టుకోవడమంటే మన అనుదిన జీవితంలో పరలోక విషయాలకు ప్రాధాన్యత ఇచ్చుట. అశాశ్వతమైన వాటిని గురించి గాక నిత్యత్వంలో ఉన్న శాశ్వతమైన వాటి కొరకు కృషి చేయుట – అందుకే క్రీస్తు వైపు చూస్తూ గమ్యము వైపు పయనించాలనే నిర్ణయము తీసికోవాలి.

3) 13:13 లోనే ఇంకొక అంశముంది “నిందను భరించుట” : 2 తిమోతి 3:12 “క్రీస్తు యేసు నందు సద్భక్తితో బ్రతకనుద్దేశించు వారందరు హింసపొందుదురు” అని పౌలు అంటున్నాడు. యేసు ప్రభువు కొండమీది ప్రసంగములో, “నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి, హింసించి, మీ మీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు, సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మనఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుంచిన ప్రవక్తలను హింసించిరి (మత్తయి 5:11, 12) అన్నాడు. ఆయనే యోహాను 15:20 “లోకులు నన్ను హింసించిన యెడల మిమ్మును కూడ హింసింసింతురు” అని చెప్పాడు, క్రైస్తవ జీవితములో నిందలు, హింసలు సర్వసామాన్యంగా వస్తుంటాయి కాని భరించుట అనేది దేవుని చిత్తమని తెలుసుకోవాలి. అందుకే భరించాలని నిర్ణయించుకోవాలి.

4) 13:14 వ వచనములో పరసంబంధమైన దృక్పథముతో బ్రతకాలని చెప్పబడి ఉంది. మన తండ్రియైన దేవుడు, కుమారుడైన రక్షకుడు ఈ లోకాన్ని ఏ దృకపథముతో చూస్తున్నారో, అదే విధంగా మనము కూడా చూడాలి. పక్షిరాజు యొక్క విహంగ వీక్షణముతో మనము ఈ లోకాన్ని చూస్తే ఈ లోకములో ఉన్నదంతా శరీరాశ, నేత్రాశ జీవపు దంబము అనే సంగతి అర్థమవుతుంది, మన పేరు, పౌరసత్వము, నివాసము, బహుమానాలు అన్నీ పరలోకంలోనే ఉన్నాయి. పాత నిబంధనలోని పరిశుద్ధులందరూ ఆ విధంగానే జీవించారు. హెబ్రీయులకు 1:10 లో అబ్రాహామును గురించి వ్రాయబడిన మాటలు జ్ఞాపకము చేసుకొందాము “ఏలయనగా దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునై యున్నాడో, పునాదులు గల పట్టణము కొరకు అబ్రహాము ఎదురు చూచు చుండెను.” అబ్రహము జీవితము అంతా విశ్వాసంతోనే జీవించాడు. అందుకే అతనికి “విశ్వాసులకు తండ్రి” అను పేరు సంపాదించుకొన్నాడు. దేవుడు అతనిని పిలిచినపుడు ఎక్కడికి” “ఎందుక” అని అడుగకుండా విధేయత చూపి బయలు దేరాడు. తనతో దేవుడు చేసిన షరతులు లేని నిబంధనను నమ్మడు. గట్టిగా దానినే పట్టుకొని ముందుకు సాగాడు. దేవుని పట్ల అతనికున్న అపారమైన ప్రేమ వలన దేవుని మాటకు లోలుడి తన ఏకైక కుమారుని బలి అర్పించుటకు సిద్ధపడుటలో


కనపడినది. అటువంటి వారి జాబితాలోకి మనము ఉండగలమా?

రోమా 8:18 లోపాలు దృక్పథము కనపడుతుంది, "మన యెదల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని "యెంచు చున్నాను" అన్నాడు. యేసయ్యతో మనము అంటుకట్టబడి ఉన్నామని చెప్పుకొనుట సులభమేమీ కాదు. అయితే శ్రమలు మనము సహించలేనంతగా ఉండవని దేవుడు చేసిన వాగ్దానము నమ్మి వారిలాటి అలోచనలు కలిగి ఉందామా!

5. 15,16 వచనములలో పరిచర్య చేయాలని చెప్పబడి ఉంది. పాతనిబంధనలోని ప్రజలు దేవునికి బలులు అర్పించేవారు కాని ఇక్కడ దేవుని స్తుతించుట ఒక యాగములాగా చేయాలని చెప్పబడి ఉంది. విశ్వాసుల మందరము మాట ద్వారాను, క్రియల ద్వారాను దేవుని మహిమ పరచాలి. కీర్తన 50:23 లో "స్తుతి యాగము అర్పించువాడు నన్ను మహిమ పరచుచున్నాడు" అని దేవుని మాటలుగా చెప్పబడి ఉంది. మన సృష్టికి కారణము దేవుని మహిమ పరచుటయే, ఆయనను స్తుతించి, ఆయన యందు ఆనందించుట ద్వారా ఆయనను ఘనపరుస్తాము.

కీర్తన 126:2 లో, "మనము కలకనిన వారివలె నుంటిమి, మన నోట నవ్వుండెను, మన నాలుక ఆనందగానముతో నిండియుండెను. అప్పుడు – యెహోవా వీరి కొరకు గొప్ప కార్యములు చేసెనని అన్యజనులు చెప్పుకొనిరి," అని కీర్తనాకారుడు అంటున్నాడు. మనలోని ఆనందము అన్యుల యెదుట దేవుని గొప్పతనము తెలుపుతుంది. నోటి ద్వారా ఆయనను స్తుతించి, క్రియల ద్వారా ఆయనను మహిమ పరచాలని నిర్ణయించుకోవాలి. "ఉపకారమును, ధర్మమును చేయ మరచిపోకుడి," అవి దేవునికి ఇష్టమని చెప్పబడి ఉంది. ఇతరులు గుర్తించకపోయినా ఫరవాలేదు. దేవుడు తప్పక గుర్తించి సంతోషిస్తాడు. మాటల ద్వారా, క్రియల ద్వారా దేవుని మహిమ పరచుట దేవుని కిష్టమైన బలులు. యోహాను 3:18 లో "మాటతోను, నాలుకతోను కాక క్రియతోను సత్యము తోను ప్రేమింతము" అని యోహాను అంటున్నాడు. మనము సత్యమై ఉన్న యేసయ్య శిష్యులము కాబట్టి ఈ విధంగా చేయాల్సి ఉంది. దయచేసి ఈ నూతన సంవత్సరములో ఇటువంటి మంచి నిర్ణయము తీసికొని, ఆ ప్రకారము నడుచుకొనుటలో సహాయము చేయమని పరిశుద్ధాత్మ దేవుని అడుగుదామా !

*Happy New Year*




# ఏరుకొన్న పరిగె

చంద్రుని మీదకు వెళ్ళొచ్చినా సంతోషము లేదా?
"ఒకడు సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొనుట వాని కేమి ప్రయోజనము"?



-సహో. కె.పి. సుగుణాకర్
అనంతపురం

(మార్కు 8:36), వ్యోమగామి చార్లెస్ డ్యూక్ (Cherles Duke) గారు అమెరికాలో ఒక గొప్ప ఇంజనీరు మరియు శాస్త్రజ్ఞుడు. అమెరికా ప్రభుత్వము అతని ప్రజ్ఞాపాటవాలు గుర్తించి వ్యోమగామిగా ఆయనను ఎన్నిక చేసింది. 1980 సం॥ లో ఫ్లోరిడా రాష్ట్రంలో ఉన్న కేప్ కెన్నడీ నుండి ఆయనను రాకెట్‌లో చంద్రుని మీదకు పంపారు. 72 గం॥లు చంద్రునిమీద గడిపి క్షేమముగా భూమి మీదకు తిరిగొచ్చాడు. అతడు చేసిన ఈ సాహస కార్యమునకు, సాధించిన విజయమునకు అమెరికా ప్రభుత్వము గొప్పగా సత్కరించింది. ఎంతో పేరు ప్రఖ్యాతలు ఈ కార్యము ద్వారా గడించాడు. అతనికి దేశ ప్రజలు ఎన్నో సన్మానాలు చేసారు. టి.వి. ఛానల్స్ వారు అతనిని ఇంటిర్వ్యూ చేసారు. ప్రపంచమంతా అతని పేరు మారు మ్రోగిపోయినది. ఎంతో డబ్బు, సమాజములో ఎంతో గుర్తింపు, గౌరవము పొందాడు. ఉన్నత శ్రేణిలో ఉన్నవారు అతనిని తమ గృహములకు ఆహ్వానించి, అతనితో స్నేహమేర్పరచుకున్నారు.

చార్లెస్ డ్యూక్ గారు భూమి మీదకు తిరిగొచ్చిన తర్వాత ఇక జీవితములో తను ఆశించేది, సాధించవలసినది ఇక ఏమీలేదని తను ఎంతో తృప్తిగా ఉన్నానని చెప్పాడు.
ఎనిమిది నెలలు గడిచాయి. ఈ తృప్తి అంతా ఆవిరైపోయింది. తనలో ఏదో అశాంతి, వెలితి ఉన్నట్లు గమనించాడు. లోపల అంతా శూన్యముగా వుందని చెప్పాడు. తన జీవితములో ఏదో లోపించినట్టు కనుగొన్నాడు. జీవితాకి అర్థములేనట్టు, ఏదో పోగొట్టుకొన్నవానిలా, విచారవదనముతో అందరికీ కన్పడ్డాడు.

తన అవసరాలన్నిటికీ చాలినంత డబ్బు ఉంది. ఆరోగ్యముండి, ప్రభుత్వములో ఎంతో గుర్తింపు ఉంది. ఎక్కడకు వెళ్ళినా ప్రజలు నీరాజనాలు పడ్తున్నారు. సన్మానాలకేమీ కొదువలేదు. అయినా ఇవేమీ ఇదివరకటిలాగా సంతోషాన్ని ఇవ్వడము లేదు. హృదయములో సమాధానము లేదు.

ఆయన భార్య పరిస్థితి కూడ ఇలాగే ఉంది. తన భర్త విజయము ఆమెకు పూర్తి సంతోషమియ్యలేకపోయింది. లోపల నెమ్మది లేదు. పూర్తిగా అశాంతితో ఉంది. ఈ పరిస్థితి తట్టుకోలేక ఆత్మహత్యకు సిద్ధపడింది.

ఒకనాడు ఒక దైవసేవకుడు వారి ఇంటిలో జరిగే బైబిల్‌స్టడీకి రమ్మని వారిని ఆహ్వానించాడు. అతను డల్లాస్ తియోలాజికల్ సెమెనెరీలో (Dallas Theological Seminary) చదువుకొన్నవాడు. ప్రార్థనాపరుడు. వీరి విషయమై ఎప్పటినుండో ప్రార్థన చేస్తున్నాడు. ఆ

విషయము వీరికి తెలియదు. ఆ సేవకుని ఆహ్వానము తిరస్కరించలేక మర్యాదకొరకు వారి ఇంటికి వెళ్ళి వాక్యము విన్నారు. పరిశుద్ధాత్మ ఆ దినము వారి కవసరమైన వాక్యము విడుదల చేసాడు. ఈ లోకపు ఘనత పేరు ప్రఖ్యాతులు సంపద అన్నియు దేవుని దృష్టిలో విలువలేనివిగా, ఎన్నికకు రానిపని వారు గ్రహించారు. దైవసేవకుడు రక్షణ యొక్క అవసరత, అది ఏ విధంగా పొందగలవో బహు తేటగా వారికి వివరించాడు. ప్రభువునందు పరిపూర్ణ విశ్వాసముంచవలెనని బోధించాడు. భార్యాభర్తలిరువురు దైవ చిత్తానుసారమైన దుఃఖముతో నింపబడ్డారు. తమ పాపములు, దోషములు, అతిక్రమములు ప్రభువు దగ్గర ఒప్పుకొని, వాటిని విడిచిపెట్టుటకు తీర్మానము చేసికున్నారు. దేవుడు వారికి జీవార్ణమైన మారుమనస్సు అనుగ్రహించాడు. క్రీస్తునందు నూతన సృష్టిగా తీర్చబడ్డారు. చెప్పనశక్యము, మహిమాయుక్తమైన సంతోషము అనుభవించారు. నదివలె సమాధానముతో నింపబడ్డారు. వారి భారమంతా తొలగిపోయినట్టు చెప్పారు. వారు ఇంతకాలము పోగొట్టుకొన్న దేదో ఇప్పుడు వారికి దొరికినట్టు వివరించారు. వారి ముఖములు జీవపు వెలుగుతో వెలిగిపోయాయి. వారిరువురు తమ జీవితాలను ప్రభువుకు సమర్పించుకొన్నారు. దేవుని వాక్యము ఇంకా వినాలని ఆశపడ్డారు. దేవుని వాక్యము వింటూవుంటే మనస్సులో ఎంతో నెమ్మదిగా ఉందని చెప్పారు. వాక్యము ఎంత సేపైనా వినాలని ఉందని చెప్పారు.

వారు ఆత్మనందు ఆరిపోకుండుటకు ప్రభువునందు క్రమమైన ఎదుగుదల కలిగి ఉండుటకు అపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుటయందును, ప్రార్థన చేయుటయందును (అపో. కార్యములు 2:42) ఎడతెగక ఉండవలెనని దైవ సేవకుడు వారిని హెచ్చరించాడు. వాక్య పఠనము, మౌనధ్యాన సమయము నిర్లక్ష్యము చేయవద్దని చెప్పాడు.

చార్లెస్ డ్యూక్ గారికి ఇండియా నుండి న్యూఢిల్లీలో జరిగే Asian Conference on Religion and Peace సమావేశములో మాట్లాడమని ఆహ్వానము వచ్చింది. ప్రభువును గురించి చెప్పుటకు తన సాక్ష్యము వినిపించుటకు తరుణము, దొరికినదని ఆయన సంతోషించాడు. ఈ కాన్ఫరెన్సుకు అనేక దేశముల నుండి 450 డెలిగేట్లు వచ్చారు.
చార్లెస్ డ్యూక్ గారు తన రక్షణానుభవమును గురించి సభలో వివరించాడు. తను పాపిగా, దేవునిని ఎరుగని స్థితిలో చంద్రుని దగ్గరకు వెళ్ళి వచ్చినట్లు చెప్పాడు. అయితే తను యేసుక్రీస్తు నందు విశ్వాసముంచి, మారుమనస్సు పొందినప్పుడు దేవుడు తన పాపములను యేసుక్రీస్తు రక్తములో కడిగి తనకు పాప క్షమాపణ విడుదల, విమోచన అనుగ్రహించినాడని చెప్పాడు. ఇదే మిక్కిలి అనుకూల సమయమని, నేడే రక్షణ దినమని ప్రతి ఒక్కరు ప్రభువును హృదయములో చేర్చుకోవాలని, అట్టి తీర్మానము చేసుకోవాలని అందరినీ కోరాడు. ఆయన మాటలు అందరూ శ్రద్ధగా ఆలకించారు.

"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును, గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును". (1 యోహాను 1:9). "మనలను ప్రేమించుచు తన రక్తము వలన మన పాపముల నుండి మనలను కడిగినవానికి మహిమయు ప్రభావమును, యుగయుగములు కలుగునుగాక, ఆమేన్. (ప్రకటన 1:6).

2 అద్దం మీద ఆవగింజ స్థిరంగా ఉంటుందా?

దినమంతా పనిలో ఎంతో అలసిపోయి సాయంత్రము ఇంటికొస్తే భార్య తనను వెంటనే పలకరించి కాఫీ ఇవ్వలేదని భార్య మీద చాల కోపమొచ్చింది. ఆమె ఎవరితోనో నవ్వుతూ మాట్లాడుతూ వుంది. తనంటే ఎంత నిర్లక్ష్యము కనపరచింది. తరువాత కాఫీ తెచ్చి ఇచ్చింది. ఎన్నిసార్లు పలకరించినా ఆయన మాట్లాడలేదు. "ఏం చేయను చెప్పండి. పాస్టరమ్మగారు మాట్లాడుతున్నారు. ఎంతసేపటికి ఆమె ఫోను పెట్టెయ్యలేదు. మరి ఫోను కట్ చేస్తే మర్యాదగా ఉండదని ఆమెతో మాట్లాడేనండి" అని సంజాయిషి ఇచ్చుకొనింది. అయినా ఆయన కోపము తగ్గలేదు. రాత్రి భోజనము దగ్గర కూడ ఎంత పలకరించినా మాట్లాడలేదు.

రాత్రి పండుకోబోయేముందు జ్ఞాపకమొచ్చింది తను ఉదయాన్నే విమానాశ్రయానికి వెళ్ళి విమానము అందుకోవాలి. ఇప్పుడు భార్యను 5 గంటలకే నిద్ర లేవమని ఎలా అడగాలి? ఎట్లా మాట్లాడాలి? అహం అడ్డు వచ్చింది. తను మగవాడు కదా! తను ఇప్పుడు అడిగితే ఓడిపోయినట్టుకదా! అందుకని ఒక కాగితము మీద ఉదయ్యాన్నే 5 గంటలకు తనను నిద్ర లేపమని వ్రాసి ఆమె మంచము ప్రక్కనే ఉన్న స్టూలు మీద ఆ కాగితము పెట్టి దాని పైన బరువుగా ఉండుటకు ఆమె అద్దాలు పెట్టి నిద్రపోయాడు.

ఉదయాన్నే నిద్రలేచేసరికి ఏడు గంటలయింది. భార్య తనను లేపనందుకు చాల కోపమొచ్చింది. తన మంచము ప్రక్కనే ఉన్న స్టూలు మీద తన అద్దాలు క్రింద ఒక కాగితము కన్పడింది. దాని మీద "సరిగ్గా 5 గంటలయింది. నిద్ర లేవండి" అని వ్రాసి వుంది. అతనికి ఏం చేయాలో తోచలేదు. ఇప్పుడు తను గెల్చినట్టా? తన భార్య గెల్చినట్టా? పట్టింపుల పర్యవసానం ఇలా ఉంటుందా? జ్ఞానోదయం కల్గింది.

భార్యాభర్తల మధ్య పట్టింపులు అద్దం మీద ఆవగింజలాగా ఉండాలని పెద్దలు చెప్పిన బుద్ధిమాటలు జ్ఞాపకమొచ్చాయి.

"పెళ్ళి అయిన పురుషులారా, మీ భార్యలను ప్రేమిస్తూ ఉండండి. వారిని ఏడిపించకండి" (కొలస్సీ 3:19–పవిత్ర గ్రంథము తర్జుమా)

..."సూర్యుడస్తమించు వరకు మీ కోపము నిలిచియుండకూడదు" (ఎఫెసీయులకు 4:26).

# క్రిస్మస్ సందర్భంగా యేసు అనుచరుల ప్రార్థన మందిరం తిరుపతిలో పేదలకు సహాయం






## CBC Warangal 2025 జనవరి 1






YESU ANUCHARULU Telugu Monthly
RNI No. APTEL/2000/01222

Posting every month at TMO, Nampally. TS

# కృపాధార లూథరన్ చర్చి, నిడదవోలు

## డిసెంబర్ 24th సంధ్య ఆరాధన, డిసెంబర్ 25th క్రిస్మస్ ఆరాధన



## 2025 జనవరి 1 ఆరాధన **M.B Zion Church** కొత్తకోట



మీ ఆత్మీయ ఎదుగుదలకు మా YouTube ఛానల్ jfmbakthsingh ని SUBSCRIBE చేయండి

To,

PERIODICAL

___________________________

___________________________

___________________________

___________________________

Printed, Published and Owned by Rev.P. JOSHI, and Printed at M/s. Sai Tirumala Printers,
Published at H.No. 1-7-12, Flat, No. 203, Chippendale Apt, Hyderabad-500020, Telangana State.
Editor: Rev. P. JOSHI, RNI No. APTEL/2000/01222 Cell : 9848038767, 9848876666 @ 7660002421
vist us at our website : www.jfmjoshianna.org, e-mail us : prayer@jfmjoshianna.org.